పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ ధర్నా

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం తహసిల్దార్ గౌరీ శంకర్ రావు కు వరదయ్యపాలెం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఆ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తివేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు తగ్గించాలని,భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగింది, ట్రూ ఆఫ్ పేరుతో ఇందన సర్దుబాటులు, సర్ చార్జీ పేరుతో గత 2014నుండి 11 సంవత్సరాల్లో ప్రజలు వినియోగించిన,విద్యుత్తుపై చార్జీలు ఇప్పుడు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. అప్రకటిత విద్యుత్ కోతల పట్ల మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో అంబాకం చిన్నరాజ్, సీనియర్ నాయకుడు సిద్ధలయ్య,పొన్నేరి బాల గురునాథం,తరుణ్,గిరి ధనుంజయ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించండి: సీపీఐ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలని సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వైఎస్ మణి డిమాండు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య, వైఎస్ మణి మాట్లాడుతూ వామపక్ష పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలపై భారం మోపడమే పనిగా పెట్టుకుందన్నారు. ముఖ్యంగా విద్యుత్తు రంగంలో 2013 ఏడాది నుంచి వాడుకున్న విద్యుత్ కు రకరకాల పేర్లతో చార్జీలను వేస్తున్నారన్నారు. సర్దుబాటు, అదనపు, వినియోగ ఛార్జీలంటే వినియోగదారులపై భారం మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాడుకున్న విద్యుత్ కంటే ఈ అదనపు భారాలే తడిసి మోపెడు అవుతున్నాయని వారు చెప్పారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు మించల శివకుమార్, రొడ్డా గోపి, శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రవి, పార్టీ నాయకులు కత్తి ధర్మయ్య, వి. కార్తీక్. బి.రజాక్, గోవిందు, ఏఐవైఎఫ్ నాయకులు భాను పాల్గొన్నారు.

తిరుమలలో కన్నుల పండుగగా "భాగ్ సవారి"

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో సంవత్సరంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన "భాగ్‌సవారి" ఉత్సవం బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు "భాగ్‌సవారి" ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షిణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు.అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షిణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు.ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ "భాగ్‌సవారి" ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4.30 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయిరా దివ్య ప్రబంధం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీ చిన్నజీయర్‌స్వామి, పేష్కార్ శ్రీహరి, పార్‌పతేదార్ తులసీ ప్రసాద్, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు శ్రీ పద్మావతి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్ర నామార్చన నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు ఉత్సవర్లను ఆలయం నుంచి యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాధి మండలపూజ, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠ, పవిత్రప్రతిష్ఠ నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు , వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన యువకులు, మహిళలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి శ్రీకాళహస్తి పట్టణం 9వ వార్డు, పి.వి. స్ట్రీట్ నుండి తోటకారి అరుణ్ నేతృత్వంలో 50 మంది యువకులు, మహిళలు జనసేన పార్టీలో చేరారు. పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, పేట చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి పట్టణం నుండి జనసేన పార్టీ కి మద్దతుగా వచ్చిందుకు వారిని అభినందిస్తూ, పార్టీ గెలుపుకు కృషి చెయ్యాలని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ లో తగిన స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక ప్రజల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని ప్రజలకి మీ ద్వారా బరోసా ఇవ్వాలని తెలిపారు. కొత్తగా చేరిన వారిలో సారిక, లక్ష్మి, లావణ్య, జయంత్, గణేష్, మనోజ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివ కుమార్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, నాయకులు గురవయ్య ,ఉదయ్ కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీని సందర్శించిన జవహర్ నవోదయ విద్యార్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజ్ఞాన జ్యోతి పథకంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల జవహర్ నవోదయ విద్యాలయాలకు చెందిన 100 మంది విద్యార్థుల బృందం బుధవారం ఏర్పేడు సమీపంలో గల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (తిరుపతి)ని సందర్శించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం (ఎస్ టీ ఈఎం) రంగాలలో విద్యార్థులకు వివిధ కెరీర్ అవకాశాలు, రోల్ మోడల్‌లను పరిచయం చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించడం ఈ పథకం లక్ష్యం. జవహర్ నవోదయ విద్యార్థులు ఐఐటీ అధ్యాపకులు, పరిశోధనా పండితులతో సంభాషించారు. ఐఐటీలో వివిధ విద్యా కార్యక్రమాలు, పరిశోధనలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రయోగశాలలు, వర్క్ షాప్‌లను కూడా విద్యార్థులు సందర్శించారు. ప్రయోగాలు, ప్రదర్శనలలో పాల్గొన్నారు. స్టెమ్ రంగాలలో ఉన్నత విద్య, వృత్తిని అభ్యసించడానికి... వారి విశ్వాసం, ఆసక్తి పెంపొందించడానికి విజ్ఞాన జ్యోతి లక్ష్యమని ఈ సందర్భంగా ఐఐటీ అధ్యాపకులు తెలిపారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-నగరి : సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శ కోదండయ్య ,సిపిఎం కార్యదర్శిపెరుమాళ్ మాట్లాడుతూ పార్టీలో రాష్ట్ర సమితి మేరకు నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలపై 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందని, ట్రూ ఆఫ్ పేరుతో ఇందన సర్దుబాటులు, సర్ చార్జీ పేరుతో గత 2014నుండి 11 సంవత్సరాల్లో ప్రజలు వినియోగించిన, విద్యుత్తుపై చార్జీలు ఇప్పుడు వసూలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మీటర్లు ఏర్పాటు విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తున్నది అని సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టీ . కోదండయ్య పేర్కొన్నారు.ఈ ధర్నా కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నగిరి నియోజకవర్గం ఇన్చార్జి గారి భాను ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలను చేసే న్యాయమైన పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంఘీభావం తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలాన్ నాయకులు బాషా మురళి విజయ్ కుమార్ రాజేంద్ర సిపియం కార్యదర్శి పెరుమాళ్ జగదీష్ఏ ఐ టి యు సి పట్టణ నాయకులకు కుమార్ దేశపా రాజేంద్ర వెంకటేష్ శంకర్. మహిళా సంఘం నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి : వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుమేరకు ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం సీపీఎం, సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని హామీ ఇచ్చారన్నారు. 200 యూనిట్లు వరకు ఉచితమని చెప్పి అధికారం లోకి రాగానే, నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నమ్మక ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ రూపాలలో విద్యుత్ భారాలు మోపిందని, ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దు బాటు చార్జీలు, విద్యుత్ సుంకం ఫిక్స్ డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, అదనపు డిపాజిట్లు పేరుతో ప్రజలను నిలువ దోపిడీకి గురి చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వేసిన పాపానికి, ప్రతి ఓటరు, వినియోగదారుడుకి, బాదుడు మీద బాదుడు వేస్తున్నారని, వ్యవసాయానికి, పంపు సెట్లుకి మీటర్లు బిగించి సబ్సిడీలను ఎత్తివేయాలని చూస్తున్నారని ఈ పద్ధతికి స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, ఎస్. సురేష్, అడపాల ప్రసాద్, పుట్టా శంకరయ్య, ఎంబేటి. చంద్రయ్య, జి.మదు, బి.చంద్రయ్య, బి. నారాయణ, కె.దనమ్మ, యశోదమ్మ, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

నాయుడుపేట వైకాపా లో అసమ్మతి సెగలు

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందు అసమ్మతి సెగలు రాసుకుంటున్నాయి. సందర్భం దొరికినప్పుడల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గత సార్వత్రిక ఎన్నికల ముందు ఇతర పార్టీల నుంచి వైకాపాలో చేరిన నాయకులపై విమర్శలు చేస్తూ వస్తున్న పార్టీ సీనియర్ నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి పలు విమర్శలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ లతో కలిసి రఫీ నివాసం నందు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో సుధాకర్ రెడ్డి తమ సొంత పార్టీ నాయకులపై పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చిన కొందరు నాయకులు చేస్తున్న దురాగతాల కారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తుందని అన్నారు. పలువురు నాయకులు తమ శాసనసభ్యులు పక్కనే తిరుగుతూ వారి కుమారులను తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలకు పంపిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయ నిస్తుందన్నారు.రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభ్యున్నతి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ అవినీతి కేసులో జైలుకు వెళితే టిడిపి నాయకులు తమ ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద పడి ఏడవడంవిడ్డూరంగా ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని చట్టం తన పని తాను చేసుకుపో తుందని తెలిపారు.చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో జగన్మోహన్ రెడ్డికి ఏటువంటి సంబం ధం లేదన్నారు. టిడిపి నుంచి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొంతమంది అవకాశ వాద రాజకీయ నాయకులు గ్రావెల్,ఇసుక అక్రమంగా దోచుకుంటూ, తమ స్వార్థ ప్రయోజనాల కొరకు పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారని విమర్శించారు.పార్టీ తల్లి లాంటిదని,తల్లి లాంటి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత తమ మీద ఉందన్నారు. టిడిపి నుంచి వైసీపీలో చేరిన కొంతమంది నాయకులు మధ్య పుల్లలు పెడుతు న్నారని అన్నారు.

శ్రీసిటీలో "నిమ్రానా స్టీల్స్" నూతన పరిశ్రమ ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: టోక్యోకు చెందిన నిప్పాన్ స్టీల్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎన్ఎస్టిసి అనుబంధ సంస్థ నిమ్రానా స్టీల్ సర్వీస్ సెంటర్ ఇండియా ఎన్ఎస్ఎస్ఐ తన అత్యాధునిక నూతన పరిశ్రమను బుధవారం శ్రీసిటీలో ప్రారంభించింది.ఏసీలు,ఆటోమొబైల్ తయారీ రంగాలకు అవసరమైన వేడి నిరోధక స్టీల్ ప్రెస్ పార్ట్స్ మరియు కాయిల్స్ ఇందులో ఉత్పత్తి చేస్తారు.వేడుకగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మసయుకి టాగా ముఖ్య అతిథిగా విచ్చేయగా,ఎన్ఎస్టిసి ప్రెసిడెంట్ షినిచి నకమురా,డైకిన్ వైస్ మేనేజింగ్ డైరెక్టర్ షోగో అండో, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) డైరెక్టర్ జనరల్ కౌరు షిరైషి, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఎన్ఎస్ఎస్ ఐ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఇటో పాల్గొన్నారు.అతిదులంతా లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి పరిశ్రమను ప్రారంభించారు.శ్రీసిటీలో అనేక జపనీస్ కంపెనీల స్థాపన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన మసయుకి టాగా,విదేశీ ప్రతినిధులకు ప్రత్యేకించి జపాన్ దేశీయులకు శ్రీసిటీ అత్యంత సురక్షిత ప్రాంతంగా పేర్కొన్నారు.అద్భుత సహకారం అందిస్తున్న డా. రవీంద్ర సన్నారెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ఐ బృందానికి అభినందనలు తెలిపిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆటోమొబైల్, ఎయిర్ కండీషనర్ల తయారీ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలున్న శ్రీసిటీలో,ఆ రంగాలకు మద్దతిచ్చే మరో కంపెనీ ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. నిమ్రానా స్టీల్స్ ఉనికి శ్రీసిటీలో వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ ను మరింత పెంపొందిస్తుందని పేర్కొంటూ, పలు ప్రముఖ ఏసి కంపెనీలు, వాటి సరఫరా గొలుసు కంపెనీల ఉనికితో, 2026 నాటికి దేశంలో 50 శాతం కంటే ఎక్కువ ఏసీల ఉత్పత్తి శ్రీసిటీ నుండ ఉండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. షినిచి నకమురా మాట్లాడుతూ, కంపెనీ ఏర్పాటు విషయంలో శ్రీసిటీ బృందం అసాధారణ సహకారాన్ని ప్రశంసించారు.వ్యాపారానికి శ్రీసిటీ అత్యంత అనువైన ప్రదేశం అని పేర్కొన్నారు. తమ మొదటి ప్లాంట్ ను నిమ్రానాలో ఏర్పాటు చేసి గత 12 ఏళ్లుగా భారత మార్కెట్ డిమాండ్ మేరకు ఉత్పత్తి చేస్తున్నామని, విస్తరిస్తున్నమార్కెట్‌లో తమ వాటాను పెంచుకునేందుకు శ్రీసిటీలో రెండవ ప్లాంట్ ఏర్పాటు చేశామని చెప్పారు. శ్రీసిటీ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోని తమ కస్టమర్లకు స్టీల్ ఉపకరణాలను సరఫరా చేస్తుంది అన్నారు. మరియు స్థానిక యువతకు శిక్షణ ఇచ్చేందుకు త్వరలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటన చేశారు.శ్రీసిటీ డిటిజెడ్లో 5 ఎకరాల విస్తీర్ణంలో రూ. 100 కోట్లు పెట్టుబడితో త్వరితగతిన తొమ్మిది నెలల వ్యవధిలో ఈ ప్లాంట్ నిర్మాణం జరిగింది. ఉత్పత్తి సామర్థ్యం ఏడాదికి 84 వేల మెట్రిక్ టన్నులు. ఈ ప్లాంట్ లో 200 మందికి పైగా ఉపాధి లభిస్తుంది. శ్రీసిటీలోని డైకిన్, ఇతర ప్రధాన ఏసి పరిశ్రమలు,మరియు ఆటోమొబైల్ పరిశ్రమలకు స్టీల్ ఉపకరణాలు సరఫరా చేస్తుంది.

వైద్యులే ప్రత్యక్ష దైవాలు

- స్విమ్స్ విద్యార్థుల మోటివేషనల్ టాక్ లో టీటీడీ ఈఓ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రస్తుత వైరస్ ల ప్రపంచంలో ప్రజలను సమస్త రోగాల నుంచి కాపాడి ఆరోగ్యం వైపు నడిపిస్తున్న వైద్యులే ప్రత్యక్ష దైవాలని టీటీడీ ఈఓ ధర్మా రెడ్డి అన్నారు. స్థానిక మహతి ఆడిటోరియంలో బుధవారం జరిగిన స్విమ్స్ వైద్య విద్యార్థుల "మోటివేషనల్ టాక్" కార్యక్రమంలో భాగంగా ముఖాముఖిలో ముఖ్య వక్తగా టీటీడీ ఈఓ హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి స్విమ్స్ డైరెక్టర్ అండ్ మెడికల్ యునివర్సిటీ వీసీ హెూదాలో డాక్టర్ ఆర్.వి.కుమార్, డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ బిట్ల, పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా కళావత్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్. ముత్తీశ్వరయ్య, డాక్టర్ నాగరాజులు పాల్గొనగా వారితో కలసి ఈఓ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ టీటీడీకి చెందిన శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలను ఎయిమ్స్ (న్యూ ఢిల్లీ) ను మించిన స్థాయికి చేర్చాలని ఆకాంక్షించారు. మహిళా మెడికల్ కళాశాల, ఎస్వీ మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ హాస్టల్స్ లో ఉంటున్న తమకు కొన్ని సౌకర్యాలు కావాలని విద్యార్థులు అడిగారు. విద్యార్థినులను ఉద్దేసించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. డాక్టర్లు కావాలనుకున్న వారందరూ డాక్టర్లు కాలేరని. ఆ అదృష్టం కొందరికే లభిస్తుందన్నారు. ప్రపంచంలో గురువులు. డాక్టర్లకు మాత్రమే ఉన్నత.. స్థానం డాక్టర్లు కావడం పూర్వ జన్మ సుకృతమని ఆయన పేర్కొన్నారు. వైద్య వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదని, డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్లుగా ఆయన అభివర్ణించారు. వైద్య విద్య అభ్యసిస్తున్న వారు ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా కేవలం చదువులపైనే దృష్టి పెట్టాలన్నారు. విలువలు, క్రమశిక్షణ, సమయపాలన, అలవర్చుకుని మీపై ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని, చదువుకున్న కళాశాలకు మంచి పేరు గుర్తింపు తెచ్చిపెట్టాలన్నారు. స్విమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు.. విద్యపై శ్రద్ధ ఉంచి మంచి డాక్టర్గా పేరొందాలని అలాగే మీకు ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొని రావచ్చని పేర్కొన్నారు. వైద్య వృత్తిలోకి ప్రవేశించిన తరువాత సేవా భావంతో వైద్య సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకట కోటిరెడ్డి, ఎస్.పి.ఎం.సి (డబ్ల్యూ) డాఎంఎ అపర్ణ బిడే, వివిధ విభాగాల వైద్యులు, డిప్యూటీ డైరెక్టర్ డి.వి.దిలీప్, ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షుడు కోబాకు భూపాల్, అమర్ యాదవ్, సుబ్రమణ్యం రెడ్డి, గణేష్, ఉమా మహేశ్వరి, కళాశాల విద్యార్థినీలు, స్విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో

ఫార్మారంగం ముఖ్యమైనది

విశాలాంధ్ర - రామచంద్రాపురం : నేటి సమాజంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఫార్మా రంగం ముఖ్యమైనదని కౌటిల్య ఫార్మా ఇన్స్టిట్యూట్, తిరుపతి డైరెక్టర్ శ్రీధర్ అన్నారు. రామచంద్రాపురం మండలంలోని వెంకట్రామాపురం లో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు బుధవారం తిరుపతి కౌటిల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సంయుక్తంగా ఫార్మసీ రంగంలో ఉద్యోగ అవకాశాలు అనే అంశం పైన ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఫార్మసీ విద్యను అభ్యసించిన వారికి ఎన్నో రకాలుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఫార్మసీరంగం ఎంతో వేగంగా విస్తరిస్తున్నదని తెలియజేశారు. ముఖ్య అతిధి ఎన్ఎస్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఫార్మసీ రంగంలో నూతన ఔషధాల అభివృద్ధి, ఉత్పత్తి వేగవంతంగా జరుగుతుండటం వలన కొన్ని మెలకువలతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు. కౌటిల్య ఇన్స్టిట్యూట్ బిజినెస్ మేనేజర్ ప్రేమచం ద్రారెడ్డి మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఎంతో ఉన్నత స్థితికి చేరవచ్చునని అన్నారు. సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా రాణించాలంటే ముందస్తు ప్రణాళికలు అవసరం అన్నారు ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరస్పాండెంట్ సుమలత, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణాద్రి హాస్పిటల్ వారిచే ఉచిత కార్డియాలజీ చెకప్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతిలోని మున్సిపల్ పార్క్‌లో ఉచిత కార్డియాలజీ హెల్త్ చెకప్ క్యాంపును నిర్వహించడం ద్వారా ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ కమ్యూనిటీ హెల్త్‌కి తన నిబద్ధతను విస్తరించింది. తిరుపతి, పరిసర ప్రాంతాల నుండి 300 మందికి పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడంతో కార్యక్రమానికి గొప్ప స్పందన లభించింది. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమంత్ రెడ్డి మరియు ప్రఖ్యాత కార్డియోవాస్కులర్ మరియు థొరాసిక్ సర్జన్ (సిటీవిఎస్) డాక్టర్ త్రిలోక్ పొందూరితో సహా గౌరవనీయమైన వైద్య నిపుణులను సంప్రదిం చడం విశేషం. వారి నైపుణ్యం మరియు అంకితభావం వ్యక్తులు వారి గుండె ఆరోగ్యాన్ని నిర్వహించడానికి లేదా మెరుగుపరచడానికి విలువైన అంతర్దృష్టులను మరియు వ్యక్తిగతీకరించిన సిఫార్సులను పొందేలా ఉపయోగపడ్డాయి. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని ఈ హెల్త్ క్యాంపును గ్రాండ్‌గా సక్సెస్ చేయడంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తిరుపతి ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గుండె ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో ఆసుపత్రి తిరుగులేని నిబద్ధతను కలిగి ఉంటుందన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీలు

విశాలాంధ్ర -వరదయ్య పాలెం : వ్యవసాయ శాఖ వరదయ్యపాలెం బుదవారం కార్యక్రమంలో భాగంగా జె.సుబ్రహ్మణ్యం సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యవేడు వారు వరదయ్యపాలెం మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది తప్పని సరిగా అందరూ ఎం ఆర్ పి ధరలకే క్రయ విక్రయాలు జరపాలని సక్రమంగా రెజిస్టర్లు నిర్వహించాలని సూచించారు. అట్లు కానీ యెడల చట్ట బద్ధమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు తదుపరి కాంబాకం గ్రామము లో ఈ పంట నమోదు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నారు మడిలో పాటించవలసిన అంశాలను రైతులకు తెలియజేసారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని సుహార్ లత ,విస్తరణ అధికారి ప్రవీణ్,వ్యవసాయ సహాయకులుపవన్,గీర్వాని మరియు రైతులు పాల్గొన్నారు.

రహదారులతోనే ప్రజాభివృద్ధి: డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నూతన రహదారులను తీసుకురావడం, అంతర్గత రోడ్లను ఆధునీకరించడం వలన ప్రజాభివృద్ధి పెరుగుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అలిపిరి మెయిన్ రోడ్డులోని మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి గిరిపురం, చెన్నారెడ్డి కాలనీ, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న స్లిప్ వే రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అలాగే మునిసిపల్ పార్క్ నుండి దోభీ ఘాట్ మీదుగా సత్యనారాయణ పురం వరకు నిర్మించబోతున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును భూమన అభినయ్ రెడ్డి పరిశీలిస్తూ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ట్రాఫిక్ కష్టాల నుండి ప్రధాన రహదారుల్లో వాహనాలు సౌకర్యవంతంగా, త్వరగా వెలుతున్నాయని అభినయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వ గీత, అనీష్ రాయల్, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపియాదవ్, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, ఎలక్ట్రికల్ డిఈ నరేంద్ర, మాస్టర్ ప్లాన్ రోడ్ల పొలిటికల్ సమన్వకర్త పులికంటి గోపినాథ్ రెడ్డి, నాయకులు బస్వ బాలసుబ్రమణ్యం, షఫి అహ్మద్ ఖాద్రి, విజయ్, కోదండ, కట్టా బాలాజీ, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్న హస్తం

ఢిల్లీ కుమార్ కు రూ.4.50 లక్షలు..
వంశీ ప్రియకు రూ.3.50 సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు
తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా చెక్ అందజేత



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : నిరుపేదలకు సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేయడమే కాదు.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆపన్న హస్తం అందిస్తూ సీఎం జగనన్న ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డింపెర్కొన్నారు. బుధవారం తుమ్మలగుంట నివాసం వద్ద చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బాధితులు వంశీ ప్రియకు రూ.3.50 లక్షలు, ఢిల్లీ కుమార్ కు రూ.4.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. బాధితులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పాకాల మండలం చెన్నుగారి పల్లి పంచాయతీ బార్లికొండ బంగ్లా గ్రామానికి చెందిన మధు నాయుడు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య సేవల కోసం కుటుంబ సభ్యులు శక్తికి మించి ఖర్చు చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు ధరకాస్తు చేసుకున్నారు. రూ.3.50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ.. సీఎం కార్యాలయం నుంచి చెక్ ను పంపారు. ఆయన మృతి చెందారు. ఆయన కుమార్తె వంశీ ప్రియకు చెక్కును అందజేశారు. కుల, రాజకీయ వర్గాలకు అతీతంగా సాయం చేయడంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని మోహిత్ రెడ్డి అన్నారు.తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ కు చెందిన ఢిల్లీ కుమార్ భార్య కవిత అనారోగ్యంతో పడపడ్డారు. మెరుగైన వైద్య సేవల కోసం చెన్నై అపోలో ఆసుపత్రిలో చేర్చారు. ఈ వైద్య సేవలకు వెచ్చించిన మొత్తంలో రూ.4.50 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేశారు. ఇటీవల ఆమె మృతి చెందారు. ఆమె భర్త ఢిల్లీ కుమార్ కు మోహిత్ రెడ్డి చెక్ ను అందజేశారు.

16వ రోజుకు చేరిన దీక్షలు

పనబాక, నరసింహయాదవ్ సంఘీభావం

విశాలాంధ్ర - గూడూరు : జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా గూడూరులో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 15వ రోజుకు చేరుకున్నాయి. కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, పార్లమెంట్ అధ్యక్షులు జి. నరసింహ యాదవ్ లు దీక్షా శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమణలు జరిగాయని చంద్రబాబు నాయుడుని ఈ ప్రభుత్వం అక్రమ రిమాండ్ కి పంపిందన్నారు. ఎక్కడ అవినీతి జరిగిందో చెప్పకుండా ఈ ప్రభుత్వం కేవలం కక్ష పూరితంగా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను సందర్శించామన్నారు. అప్పుడు పెట్టిన సెంటర్లలో పరికరాలన్నీ ఉన్నాయన్నారు. ఎక్కడ చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ముఖ్యమంత్రి అవుతారోనని ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఎన్ని చేసినా అధికారంలోకి రాబోయేది చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, వెంకటకృష్ణ రెడ్డి, జలీల్ అహ్మద్, విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కోకొల్లు మధు యాదవ్, చంద్ర శేఖర్, దార సురేష్, తీగల సురేష్, మురళి, పోలయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, పోలమ్మ, సుభాషిని, సుధా, మండల కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

రాష్ట్రస్థాయి క్రీడలకు డిఎం పురం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కార్వేటినగరం : రాష్ట్రస్థాయి క్రీడలకు డిఎం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 25వ తేదీన తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండిగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడాలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు కేశవులు తెలిపారు. 9వ తరగతి చదువుతున్న హెచ్. శశిరాం, పి. మోక్ష 14 సంవత్సరాల లోపు విభాగానికి ఎ. వనిత పదవ తరగతి విద్యార్థిని 17 సంవత్సరాల లోపు విభాగానికి హ్యాండ్ బాల్ రాష్ట్ర క్రీడలకు ఎంపిక అయ్యారని వీరికి క్రీడలలో చక్కటి శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమల రాజు క్రీడలలో కాక యోగ, ఓంకార ప్రాణయంలో చక్కటి తెలిపారు.మన విద్యార్థులలో క్రీడలను విద్యబ్యాసంలోను చక్కగా అరానిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను, దీనికి కారణమైన వ్యయము ఉపాధ్యాయుడు తిరుమల రాజును అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి,మాలతి,చిన్నయ్య శెట్టి, వెంకట రమణయ్య, రంజిత్,రాములు, సుమతి,ఆశ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకుల వినూత్న నిరసన

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నేడు పలమనేరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట సాష్టాంగ పడి రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని దీని నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలగాలని కోరుతూ ఈ నిరసన చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్‌బిసి కుట్టీ, గిరిబాబు, నాగరాజులు, రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను తమ ప్రసంగంలో వివరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య, ఖాజాపీర్, మదన్,శ్రీధర్, అమర్నాథ్ రెడ్డి, మాభాష,సుధాకర్, హనీఫ్, చిన్ని, వీరప్ప, రమేష్, మురళి, సురేంద్ర,లోకా, శీనా,సురేంద్ర, అబ్దుల్లా వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం: రైతన్నకు 60 వేలు నష్టం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్ ఆవరణంలో చేతి కందే ఎత్తులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నెలకొని ఉన్నది.బుధవారం స్థానిక గ్రామ వాసి పాడి ఆవును మేతకు తీసుకెళ్లి మేపుతుండగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినది. చేతి కందే ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ వద్ద సంబంధిత అధికారులు చుట్టూ కంచె ఏర్పాటు చేసే బాధ్యత విద్యుత్ అధికారులు తీసుకోవాలి. కానీ బైరెడ్డిపల్లి గ్రామంలో చాలా చోట్లు చేతి కందే ఎత్తులో ట్రాన్స్ఫార్మర్స్ ఉన్నాయి.వీటి చుట్టు ఎక్కడ ముళ్ల కంచె ఏర్పాటు చేసిన దాఖలాలు లేదు. విద్యుత్ నిబంధనలను విస్మరించారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడి ఆవును నమ్ముకొని జీవనం సాగిస్తున్న పాడి రైతుకు 70 వేలు రూపాయిలు నష్టం వాటిల్లినట్టు ఆవేదన చెందారు. నెలకొన్న సమస్యను గ్రామస్థులు స్థానిక విద్యుత్ అధికారులకు వారి గోడును ముందే విన్నవించుకొన్న పట్టించుకోలేదని విమ్మర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో చేతి కందే ఎత్తులో విద్యుత్ తీగలు కానీ,విద్యుత్ స్తంభాలు కానీ ఉన్న యడల వాటి భద్రత విషయంగా పూర్తి బాధ్యత స్థానిక విద్యుత్ అధికారులు తీసుకోవాలన్న విద్యుత్ నిబంధన. ఇకనైనా నెలకొన్న విద్యుత్ సమస్యలను స్థానిక ఏ ఇ హేమచంద్రుడు చొరవ తీసుకోవాలని బైరెడ్డిపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

చెడు అలవాట్లకు బానిసలుగా మారితే అంధకారం

విశాలాంధ్ర - కార్వేటినగరం: యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారితే జీవితం అంధకారం అవుతుందని ఎస్ఈబీ జాయింట్ కమీషనర్ నాగలక్ష్మీ అన్నారు. బుధవారం ఆపరేషన్ పరివర్తన 2.0 కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి దళితవాడలో మాజీ సర్పంచ్ అంకయ్య, ఉప సర్పంచ్ మోహన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, సారా వంటి అక్రమ వ్యాపారాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈబీ జాయింట్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ జీవితంలో యువత ధశ కీలకమైందన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలతో పట్టుబడితే చరరీత్యా కఠిన శిక్షలు ఉంటాయని సూచించారు. ఎక్కడైనా సారా, మద్యం, గంజాయి, గుట్కా వంటి మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 14500 కు ఫోన్ చేయడండి. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ సూపరింటెండెంట్ శ్రీధర్ బాబు, ఎస్ఈబీ సీ.ఐ నాగరాజు, ఎస్.ఐ భాస్కర్, పలువురు ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు ఇంటి పట్టాలకు భూసేకరణ చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఇంటి పట్టాలకు సంబంధించి మరిన్ని దరఖాస్తులు రావడం జరిగిందని ఇందుకోసం భూ సేకరణ 10రోజుల లోగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ,ఆర్డీవోలు, తహసీల్దార్ ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం పలు దరఖాస్తులు రావడం జరిగిందని వీటన్నింటినీ పంపిణీ చేసేందుకు స్థల సేకరణచేయాలన్నారు. మండల పరిధిలో ,మున్సిపల్ ప్రాంతాలలో,అదే విధంగా డిమాండ్ ఎక్కడ ఉందో ఆ ప్రాంతాలలో పరిశీలించాలన్నారు. మున్సిపల్ ప్రాంతాలలో వచ్చిన దరఖాస్తులు ఉన్న సైట్లు గురించి, దరఖాస్తులకు తగిన విధంగా స్థల సేకరణ చేసేలా చూడాలని డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు సంబందించిన వివరాలనుఅధికారులు వివరించారు. గతంలో పలు నిర్మాణాలుజరగలేదని ఆ స్థలాలకు సంబంధించిన పట్టాలను రద్దుచేసి ఇవ్వాలని అన్నారు. వీలైనంతవరకు ఉన్న స్థలాలను లేదా ప్రభుత్వ భూములలోని స్థలాలను పరిశీలించాలనన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, హౌసింగ్ పీడీ పద్మనాభం, కలెక్టరేట్లోని అధికారులు పాల్గొన్నారు.

రెగ్యులర్ తహసిల్దార్ నియమించండి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రెవెన్యూ కార్యాలయానికి రెగ్యులర్ తహసిల్దార్ ని నియమించాలని స్థానిక జెడ్పిటిసి సభ్యులు సుకుమార్,ఎంపిపి నాగరాణి జేసీ శ్రీనివాసులు కు విన్నవించారు.బుధవారం వెదురుకుప్పం మండల కేంద్రంలో నిర్వహించి న స్పందన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వచ్చిన జేసీ శ్రీనివాసులు వచ్చారు.ఈ క్రమంలో ఇటీవల ఉన్న తహసిల్దార్ లక్ష్మీనారాయణ అనారోగ్యంతో దీర్ఘకాలిక సెలవు పై వెళ్లారు. దీంతో కార్వేటినగరం తహసిల్దార్ రవికుమార్ ఇంచార్జి బాధ్యత లు నిర్వహిస్తున్నారు.మండలంలో రెవెన్యూ పరమైన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని,పరిష్కారం చూపడానికి రెగ్యులర్ తహసిల్దార్ ను నియమించ్చాలని కోరారు.

గణనాథుని సేవలో జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) కుటుంబ సమేతంగా బుధవారం కానిపాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్ వి కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, ఉభయదారులు చిన్నారెడ్డి, భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి బలవన్మరణం

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని బొమ్మసముద్రం హరిజనవాడకు చెందిన రాజేష్ కుమార్ కుమారుడు రాజు (14) చదువు మీద శ్రద్ధ చూపలేదని ఇంటిలో తల్లిదండ్రులు మందలించడం వలన ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు రాజు మనస్థాపానికి గురై తమ ఇంట్లోనే ఉరివేసుకొని బలవన్మరణం చెందాడు, తల్లిదండ్రులు మరియు స్థానికులు గమనించి మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంచకర్మ నిమిత్తం తరలించినారు, విషయం తెలుసుకున్న సీఐ రవి శంకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మిగిలిన వివరములు తెలియాల్సి ఉంది.

మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదు

విద్యుత్ చార్జీల పెంపు పై వామపక్ష పార్టీల ధ్వజం -చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి విద్యుత్తు చార్జీలు విపరీతం పెంచి ప్రజలపై పెను భారం మోపిందని ఈ నేపథ్యంలో ప్రజలు మరో బషీర్ బాగ్ ఉద్యమానికి సన్నద్ధం కావాల్సి వుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు ధ్వజమెత్తారు.బుధవారం వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల నిర్ణయం మేరకు విద్యుత్ చార్జీల పెంపు కు నిరసనగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద, సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా విద్యుత్ చార్జీలను పెంచనని హామీ ఇచ్చి ఇప్పటికి ఐదు సార్లు పెంచారని పేర్కొన్నారు,, పేదలకు 200యూనిట్లు వరకు ఉచితమని చేసిన ప్రకటన సైతం బూటకమని అన్నారు.. రైతాంగానికి స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం ఆడిట్ పేరున ఉచిత విద్యుత్ కు మంగళం పాడబోతున్నారని విమర్శించారు. సిపియం జిల్లా కార్యదర్శ వాడ గంగరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి .జనార్దన్ లు మాట్లాడుతూ గతంలో విద్యుత్ చార్జీలను పెంచిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఏ విధంగా కూల్చి వేశారో జగన్ గుర్తుంచు కోవాలని అన్నారు.నాడు బషీర్ బాగ్ అమరుల త్యాగం మరువ లేమని వారి స్ఫూర్తితో విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఉద్యమానికి సన్నద్ధం కావాల్సి ఉందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం పై నా విద్యుత్ చార్జీల భారం విపరీతం గా పెరిగిపోయిందని ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, తెలిపారు..ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంక్షేమం కన్నా మూడు రెట్లు అధికంగా ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు.రాబోవు ఎన్నికల లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు ..ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కే.సురేంద్రన్ ,ప్రసంగించారు..ఈ నిరసన కార్యక్రమం లో సిపిఐ నాయకులు మణి, విజయ గౌరి, జయలక్ష్మి, రఘు,జయకుమారి, రమాదేవి,జమిలాబి,కుమారి, కోమల, లత,సిపిఎం నేతలు చైతన్య, ఓబుల్ రాజు, గిరిధర గుప్తా,భువనేశ్వరి, మురళి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు పరిష్కారం చూపండి:జెసి

- వెదురుకుప్పం స్పందన కు 746 అర్జీలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల స్థాయి లో నిర్వహించే జగనన్న కు చెబుదాం కార్యక్రమము నకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,వినతులకు వెంటనే పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు.బుధవారం వెదురుకుప్పం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో పాల్గొని అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అందిన అర్జీ ల పరిష్కారంనకు సంబంధించి 15 రోజుల తర్వాత సమస్యల పై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.స్పందన లో వచ్చిన ప్రజా సమస్యల అర్జీలను పారదర్శకంగా పరిస్కారించాలని పేర్కొన్నారు.ఈ క్రమంలో మండలంలోని వివిధ రకాల సమస్యల తో ప్రజలు అందజేసిన ప్రజా సమస్యల అర్జీ లను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధింత శాఖల అధికారులకు అందజేసి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబందితశాఖ అధికారుల ను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిస్కారం కోసం సోమవారం దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ఇబ్బందులు పడేవారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం జిల్లా, డివిజన్ స్థాయి లో ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొనడం తో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని అర్జీ దారులు ఉపయోగించుకోవలన్నారు. మండల స్థాయిలో జరిగే జగనన్న చెబుదాం కార్య క్రమంలో అందిన అర్జీలపరిష్కారానికి తీసుకున్న చర్యలపై 15 రోజులు తర్వాత మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో వెదురు కుప్పం మండలంలోని 746 అర్జీలు వివిధ శాఖల కు సంబందించి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా రావడం జరుగు తున్నదని, ఈ సమస్యల పరిష్కారం కొరకు తహసీల్దార్, సంబందిత శాఖలధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించి సమస్య పరిష్కారమయ్యే విదంగా అక్కడి కక్కడే పరిష్కరించాలని, లేని పక్షం లో అర్జీదారునికి సమస్యపరిష్కరించక పోవడానికి గల కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ రేణుక, డిఆర్డిఏ,డ్వామా,గృహ నిర్మాణ సంస్థ పీడీలు తులసి, గంగా భవాని,పద్మనాభం, ఉద్యాన,పశు సంవర్ధక శాఖల అధికారులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, ఆర్ అండ్ బి ఎస్ఈ ఉమా మహేశ్వర రెడ్డి,పి ఆర్ ఈఈ చంద్ర శేఖర్ రెడ్డి,డిపిఓ లక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి డాక్టర్ రాజ్యలక్ష్మి, ,మైనార్టీ, గిరిజన, సంక్షేమ శాఖల అధికారులు చిన్నారెడ్డి, ఎస్.మూర్తి, డిసిఓ.బ్రహ్మానంద రెడ్డి, డిఎస్ఓ.శంకరన్, ఎస్ సి కార్పొరేషన్ ఈడీ. నరసింహులు,నియోజకవర్గ ప్రత్యేక అధికారి రబ్బానీ బాషా, డిఎల్‌డిఓ రవి కుమార్, ఎంపిడివో సుధాకర్ రావ్,ఇంచార్జి తహశీల్దార్ రవి కుమార్,వివిధ శాఖల జిల్లా,మండల స్థాయి అధికారులు,ఎంపీపీ.నాగరాణి, జడ్పీటీసీ సుకుమార్ ప్రజలు పాల్గొన్నారు.

600 ఓటర్ల మించితే ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు: డిఆర్వో

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో 600 ఓటర్ల మించిన చోట మరో ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఓటర్ల జాబితా తదితర అంశాలపై అధికారులు వివిధ రాజకీయ పార్టీ నేతలతో ఆయన సమీక్షించారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గత వారం రోజులుగా 3,796 దరఖాస్తులు ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు రావడం జరిగిందని,అక్టోబర్ 17న పోలింగ్ కేంద్రాల జాబితా, అక్టోబర్ 27న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. గత వారం రోజులుగా జిల్లాలో ఓటర్ల జాబితా మార్పులు చేర్పులకు సంబంధించి ఫామ్ 6 కు సంబంధించి 1715,ఫామ్ 7 కు సంబంధించి 790, ఫామ్ 8కి సంబంధించి 1291 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు . ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 27న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఒకే ప్రదేశంలో 600 మందికి పైగా ఓటర్లు ఉన్నట్లయితే ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి సెప్టెంబర్ 29 లోపల ప్రతిపాదనలు పంపాలన్నారు. తొలగింపులకు సంబంధించి తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా డిఆర్ఓ అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం తరపున గంగరాజు, సిపిఐ నుంచి నాగరాజన్, కాంగ్రెస్ నుంచి పరదేశి, వైఎస్ఆర్సిపినుంచి ఉదయ్ కుమార్, టిడిపి నుంచి సురేంద్ర కుమార్ ప్రతినిధులుగా హాజరయ్యారు.

కాణిపాకంలో వైభవంగా ధ్వజాఅవరోహణము

వైభవంగా వాడాయత్త ఉత్సవము

విశాలాంధ్ర - ఐరాల : కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 18 వతేది సోమవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజ అవరోహణము, వడాయత్తు ఉత్సవము,ఏకాంత సేవ అత్యంత వైభవంగా జరిగాయి. 21 రోజుల పాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు ధ్వజా అవరోహణముతో అంకుర్పణ చేశారు.ఈసందర్భంగా బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత గ్రామ సమీపంలోఉన్న మర్రిచెట్టు కింద భూదేవికి పూజలు జరిపించి తరువాత పుట్టమన్ను సేకరించి మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగింపు తీసుకొని వచ్చారు.అలాగే ఆలయంలో వాస్తు శాంతి, గ్రామ వాస్తు నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభం వద్ద .మూషిక యాగం చేసి ధ్వజ పూజ, బేరిపూజ లు చేశారు. ధ్వజ స్థంభానికి నవనంది బలిచ్చారు. బ్రహ్మ స్వయంగా ముందుండి నిర్వహించే స్వామి వారి బ్రహ్మోత్సవాల కు ముక్కోటి దేవతలను స్వగతం పలికే సూచికగా మూషిక పథకాన్ని ఏగరవేశారు.తరువాత ధ్వజ స్థంభానికి మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలప్రవేశాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి నవరాత్రి దీక్ష నిర్వహించారు. ఈమేరకు 108 పూజ చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడానికి వీలుగా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ఆలయ ప్రధాన అర్చకులు యస్.సోమశేఖర్ కంకరధారణ చేశారు. అనంతరం ఉదయం స్వామివారి ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిసూలాన్ని సిద్దిబుద్ది దేవేరులతో కాణిపాకం గ్రామం పురవీధులు గుండా ప్రదర్శన చేశారు. ఈమేరకు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు ,ఆలయ ప్రధాన అర్చకులు యస్.సోమశేఖర్ లు ఆధ్వర్యంలో వేదపండితులు మంత్రఘోచ్ఛ నడుమ సూలాన్ని అభిషేకించారు అనంతరం ఆలయ స్వామి వారి పుష్కరణిలో త్రి సూల స్నానం చేశారు. ఈసందర్భగా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ ఎ మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ వెంకటేశు, ఆలయ ప్రధాన అర్చకులు యస్.సోమశేఖర్,అర్చకులు, వేదపండితులు,ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది లతోపాటు ఉభయదార్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు వసంతాలు చల్లుకొని అంగరంగ వైభవంగా అనందోత్సవాలు చేసుకున్నారు. తరువాత బ్రహ్మోత్సవాల అంకురార్పణ రోజు ఏర్పాటు చేసిన పూర్ణకళాశాలతో అభిషేకించి దూపదీపనైవేద్యాలు సమర్పించి ధ్వజస్థంభం పై ఉన్నపటాన్ని శాస్త్రోక్తంగా అవరోహణము చేశారు. ఈసందర్భంగా ఆలయ వరుస ఉభయదార్లు అయిన కాకర్లవారిపల్లికి చెందిన కీ, శే, గాలి ఉమాపతి నాయుడు వారికుటుంబ సభ్యులు ఉభయదార్లు గా వ్యవహరించి వడాయత్తు ఉత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారిని అభిషేకించి ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించి ఆలయంలో ఉంచారు.ఉభయదార్లు వరుస ఉభయం తీసుకోని రాగా రాత్రి స్వామివారి ఉత్సవ మూర్తులకు అనివేటి మండపంలో అభిషేకం నిర్వహించి వడమాల వేసి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అలాగే రాత్రి వరుస ఉభయదార్లు అయిన కాణిపాకం గ్రామానికి చెందిన కీ, శే, కె.సోమశేఖర్ రెడ్డి వారి జ్ఞాపకార్థం వారి ముమారులు ఉభయదార్లుగా వ్యవహరించారు. తరువాత స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు.

ఘనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు గ్రంథాలయ శాఖ చిత్తూరు గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాల గారి జన్మదిన వేడుకలను పలమనేరు గ్రంథాలయంలో విద్యార్థుల మధ్య జరుపుకోవడం జరిగిందని గ్రంథాలయ అధికారి హేమ కుమార్ తెలిపారు. జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ నయనారు మధుబాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన తర్వాత గ్రంథాలయాలకు సంస్థలకు లక్షల రూపాయలు విలువ గల పోటీ పుస్తకాలను, నవలలను, చిన్నపిల్లలకు సంబంధించిన కథల పుస్తకాలను,రిఫరెన్స్ పుస్తకాలను, స్టడీ మెటీరియల్ లను, ఫర్నిచర్ మొదలగు అనేక సౌకర్యాలను గ్రంథాలయాలకు కల్పించి రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారు. ఈ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయ శాఖలోనూ గ్రంథాలయ సిబ్బంది జరుపుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని గ్రంథాల అధికారి హేమ కుమార్ తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -పలమనేరు : పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటి అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం బ్రోచర్ ను ఆవిష్కరించిందని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. రాబోయే నవంబర్ నెల17,18 తేదీల్లో కళాశాలలో జరగబోయే ఈ అంతర్జాతీయ సదస్సును కాలిఫోనియా యూనివర్సిటీ అండ్ లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వారి సహకారముతో కంప్యూటింగ్ ఫర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనే అంశము పైన నిర్వహిస్తారని ఇందులో మనదేశంలోని యూనివర్సిటీ లతోపాటు ఇతర దేశాలలోని యూనివర్సిటీ అధ్యాపకులు కూడా పాల్గొంటారని ఎం రవీంద్రబాబు తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలోకళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్ర బాబు,చైర్మన్ ఎంఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ లోకేష్, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాబు అక్రమ అరెస్టులకు తెలుగు తమ్ముళ్ళ నిరసన

విశాలాంధ్ర-కార్వేటినగరం : జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టుకు నిరసనగా 16వ రోజు బుధవారం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు గంగాధర నెల్లూరులో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అక్రమాలు, అక్రమ కేసులు పెట్టడం,40సంవత్సరాలుగా రాజకీయాల్లో చిన్న మచ్చలేని నాయకుడిని జైల్లో పెట్టడం ప్రజలంతా చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతున్నారని, రాష్ట్ర ప్రజలంతా టిడిపి వైపే ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సందాని, జగన్నాథం, రుక్కుబాబు, రవి యాదవ్, హేమంత్ రెడ్డి,సోమశేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మేము సైతం బాబు కోసం

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు మండలంలోని జగమర్ల పంచాయతీ దేవళంపేట నందు వెలసిన మల్లేశ్వర స్వామి దేవాలయంలో పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మేము సైతం బాబు కోసం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ర్యాలీ చేపట్టి కరపత్రాలను పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో నాగరాజు రెడ్డి,జగదీష్ నాయుడు, సెల్వరాజ్,నాగరాజ్,స్వతంత్ర బాబు,గణేష్,నాయకులు పాల్గొన్నారు.

ఎంపిడివో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం లో ఎంపిడిఓ కార్యాలయన్ని బుధవారం జడ్పిసిఈవొ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన ఆఫీస్ నందు పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించి,"జగనన్నకు చెబుదాం, స్వచ్ఛత హీ సేవా, జగనన్న ఆరోగ్య సురక్షా పథకము "లపై సమీక్ష నిర్వహించి, సదరు ప్రోగ్రాములను పటిష్టంగా అమలు పరచాలని సూచించి, జడ్పీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సమావేశపు భవనమును పరిశీలించి, పెండింగ్‌లో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, ఎంపిడిఓ ను ఆదేశించారు. అదే విధంగా సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలని, లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందించాలని తెలిపారు. జడ్పిసిఈవొతో పాటు కార్వేటినగరం ఎంపిడిఓ మోహన మురళి, సిబ్బంది ఉన్నారు.

ప్రారంభోత్సవంకు ఎమ్మెల్యే హాజరు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని జంబుగోళం రోడ్డు పనులు ప్రారంభోత్సవానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూల హాజరవుతున్నట్లు బుధవారం మండల పార్టీ కన్వీనర్ ఆరణి విద్యానాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటి రోడ్డు నుండి పదోవమైల్ మార్గం నుండి జంబు గోళం గ్రామానికి వెళ్లే గ్రామీణ రోడ్డు అభివృద్ధి లో భాగంగా ఆరు కిలోమీటర్లు దూరం సుమారు 75 లక్షల రూపాయలు వ్యయంతో జరుగు పనులకు ప్రారంభోత్సవ శిలాపలకం ఏర్పాటు చేయనున్నారు. మండలంలోని కార్యకర్తలు సచివాలయం కన్వీనర్లు నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు.

చిత్తూరు జిల్లా బీజేపీ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా బిజెపి నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు యస్.జగదీశ్వర నాయుడు ప్రకటించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు జిల్లా పార్టీలో సముచిత స్థానం కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లా పార్టీలో 16 మందికి అవకాశం కలిపించినట్లు తెలిపారు. జిల్లా కమిటీలో ఆరు మంది ఉపాధ్యక్షులు నలుగురు జనరల్ సెక్రెటరీలు, మరి ఆరు మంది కార్యదర్శిలకు అవకాశం కల్పించినట్లు వివరించారు. కమిటిలోని ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు,కార్యదర్సులు అందరూ పూర్తి సమయం పనిచేసి జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఎర్రావారిపాలెం : ఎర్రా వారి పల్లె మండలం నెరబైలు పంచాయతీలో వెలిసిన తలకోన సిద్దేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఉదయము 10 గంటలకు దేవాదాయ శాఖ తనిఖీ అధికారిగా మదనపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ సమక్షములో హుండీ లెక్కింపు జరిగినది. ఈ హుండీ లెక్కింపు ద్వారా 85 రోజులకు గాను దేవస్థానమునకు 5,12,597/- రూపాయలు ఆదాయం వచ్చినదని. అన్నదానము హుండీ లెక్కింపు ద్వారా 41,456/- రూపాయలు ఆదాయం వచ్చినదని. ఈ కార్యక్రమము లో ఆలయ చైర్మన్ భూమి రెడ్డి వేణు గోపాల్ రెడ్డి పాలక మండలి సభ్యులు సురేష్ వి,నాగి రెడ్డి సి,జయంత్ సి,మధు సుధన శెట్టి,ఎం రాజేశ్వరి మంజుల ఏ,శివ ప్రసన్న శర్మ కార్యనిర్వహణాధికారి ఏ, జయకుమార్ తెలిపారు.

నల్ల బ్యాడ్జిలతో నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్ విధానం మీద ఫ్యాప్టో నాయకులు ఎంఆర్సి భవనం నందు బుధవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఫ్యాప్టోఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహిద్దీన్ భాషా తెలిపారు. కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ, ఫ్లిప్ కార్ట్ , క్వెప్ కార్ప్ సొల్యూషన్స్ కంపెనీలు తమ కంపెనీలోని ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కళాశాలలో ఆవిష్కరించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాల కొరకు 9491520740 ఫోన్ నెంబర్ నందు జెకెసి సమన్వయకర్త రమేష్ కుమార్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఈశ్వర్ బాబు, రవి ,మోహన్ బెహెరా, మాధవి , రమణమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

నడకతో సంపూర్ణ ఆరోగ్యం

టూరిజం డే 2కే రన్ ప్రారంభంలో మేయర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నడకతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం (టూరిజం డే) సందర్భంగా బుధవారం ఉదయం 6.30 గంటలకు 2కే రన్ నిర్వహించారు. ఇందులో భాగంగా రామానుజ సర్కిల్ వద్ద కార్యక్రమాన్ని మేయర్ శిరీషతో పాటు జాయింట్ కలెక్టర్ బాలాజీ, ఎస్పీ పరమేశ్వర రెడ్డిలు హాజరై పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మేయర్, వక్తలు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం నిద్ర లేవగానే వ్యాయామం, నడక చేపట్టడం ద్వారా శరీర భాగాలు బాగా కదిలి రోజువారీ జీవనంలో ఉపకరిస్తుందని తెలిపారు. హెల్త్ టిప్స్ లో భాగమైన నడకను వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా ప్రతిరోజూ నడక కనీసం 5 కిలోమీటర్లు చేయడం ద్వారా ఆరోగ్యంతో ఆయుష్షు కూడా పెరుగుతుందన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవితంలో టెన్షన్, విధి నిర్వహణలో ఒత్తిడి ఎక్కువయ్యాయని వీటికి నడకతో ఫుల్ స్టాప్ పెట్టవచ్చునని తెలిపారు. ఇందులో పాల్గొన్న టూరిజం ప్రియులకు, విద్యార్థులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం జిల్లా అధికారి, ఎన్‌సిసి క్యాడెట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం టీఎన్ఎస్ఎఫ్ రిలే దీక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని డిమాండు చేస్తూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షులు కృష్ణ యాదవ్ సంఘీభావం తెలియచేశారు. కళ్ళకి గంతలు కట్టుకుని వీరు నిరసన తెలిపారు. నైపుణ్యాభివృద్ధిలో ఎలాంటి అక్రమాలు జరగక పోయినా చంద్రబాబుపై కేసు బనాయించడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలా అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరోపించారు. చంద్రబాబును విడుదల చేసే వరకు ఈ దీక్షలు కొనసాగిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య నాయుడు, రవీంద్రనాథ్ రెడ్డి, రాజేష్ నాయుడు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు కిట్టు ,తెలుగు యువత రాష్ట్ర నాయకుడు ప్రతాప్, కయ్యూరి దిలీప్, తిరుపతి పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి బి.రాజ్ కుమార్ నాయుడు, శ్రీకాళహస్తి మండల తెలుగు యువత అధ్యక్షుడు చరణ్ కుమార్, తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షుడు పవన్, రేణిగుంట మండల తెలుగు యువత నాయకుడు నాగరాజు రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి హేమంత్, తెలుగు యువత నాయకులు సిద్దులయ్య, కరీమ్, మల్లి, మణి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ కోర్సుల స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో కొనసాగుతున్న కోర్సులకు సంబంధించి స్పాట్ అర్టిఫిషన్లో కోసం అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు.బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పాలీసెట్ ప్రవేశ పరీక్షల్లో కన్వీనర్ కోటా ద్వారా భర్తీ కానీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నామన్నారు. కోర్సులకు సంబంధించి అక్టోబరు మూడు నుంచి ఐదవ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతుందన్నారు.ఏపీ పాలీసెట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీనులు అయిన కాకపోయినా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకున్న అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. స్పాట్ అడ్మిషన్ కోసం వచ్చే అభ్యర్థులు వారి అర్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో అక్టోబర్ మూడవ తేదీన నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆమె కోరారు.ఈ సదవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ దీక్ష

విశాలాంధ్ర - చంద్రగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం చంద్రగిరిలో 14వ రోజు చంద్రబాబు నాయుడు చిన్ననాటి స్నేహితులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా స్నేహం మీద ఒట్టు చంద్రబాబు అలాంటివారు కాదన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి చంద్రగిరి పాఠశాల కు నడచి వచ్చి ఆయన చదువుకున్నారని చంద్రబాబు కష్టం విలువ తెలిసినవాడు న్నారు. ప్రభుత్వం మూర్ఖత్వంతో మంచితనానికి మచ్చ వేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు కూడా పార్టీలకు అతీతంగా స్నేహితులతో మాట్లాడేవారని నీతిమాలిన రాజకీయాలు ఆయనకు తెలియవని ప్రజలకు సేవ చేయడం మాత్రమే ఆయనకు తెలుసని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతర పరిణామాలుతో వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ రిలే నిరాహార దీక్షలో చంద్రబాబు నాయుడు స్నేహితులు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీరు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు వలంటీరు పోస్టులకు వచ్చే నెల 8వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కమిషనరు రమేష్ బాబు కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో బీసీ-ఏ ఒకటి, ఓసీ- మూడు, ఓసీ మహిళ - ఒకటి, ఎస్సీ-ఒకటి వంతును వలంటీరు పోస్టులు ఖాళీగా ఉన్నాయని రమేష్ బాబు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై 18-35ఏళ్ల మధ్య వయసు గల వారు ఈ పోస్టులకు అర్హులని ఆయన తెలిపారు. అర్హులై ఆసక్తి గల వారు వలంటీరు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

ముక్కంటి సేవలో తిరుపతి నగర పాలక కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం తిరుపతి నగర పాలక కమిషనరు హరిత దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పొయ్య యువతకు క్రికెట్ కిట్ పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం పొయ్య ఎస్సీ కాలనీ యువతకు ప్రముఖ సంఘ సేవకులు, టీడీపీ నేత బొల్లి నేని జగన్నాథంనాయుడు బుధవారం క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల యువతకు ఆసక్తి పెంచాలనే ఆశయంతో ఈ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు జగన్నాథం నాయుడు తెలిపారు. కాగా క్రికెట్ కిట్ ఇచ్చిన దాత బొల్లినేని జగన్నాథం నాయుడుకు పొయ్య యువత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని బృందం, యువత తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు పొజిషన్ ఇవ్వండి: జేసీని కోరిన జర్నలిస్టులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని జేసీ బాలాజీకి గూడూరు విలేకరులు వినతిపత్రం సమర్పించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా స్థానిక మీడియా మిత్రులు జేసీని కలిసి సమస్యను వివరించారు. ప్రస్తుత జర్నలిస్టులు పేదవారేనని చెప్పారు. స్థలాలు అయితే కేటాయించినా, వాటికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గూడూరు హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఆత్మకూరు సురేష్, బాలకృష్ణ, శరత్ యాదవ్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శివ కుమార్, సుబహాన్ పాల్గొన్నారు.

పెంచిన కరెంట్ చార్జీల భారాలను రద్దు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - తిరుపతి : పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధానికి నిరసనగా నేడు తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ హరికృష్ణ మాట్లాడుతూ బిజెపి షరతులకు తలొగ్గి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై విద్యుత్తు చార్జీలు భారాలను వేయడాన్ని తప్పుపట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో కరెంట్ చార్జీలను పెంచితే వామపక్షాలు పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాల చేపట్టారు. ఆ ఉద్యమం ఫలితంగా రాష్ట్ర ప్రజలు చంద్రబాబును గద్దె దించారని గుర్తు చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల, ఇంటి పన్నుల భారాలు వల్ల, చెత్త పన్ను భారాలు వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా ఉద్యమాలపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారని, రాష్ట్రంలో ప్రజా పరిపాలన లేదని విమర్శించారు. విద్యుత్ చార్జీల భారాలను తగ్గించకపోతే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇంటికి సాగనంపుతారని అన్నారు. విద్యుత్ చార్జీలు భారాలు తగ్గించే వరకు రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, సిపిఐ జిల్లా నాయకులు కే.రాధాకృష్ణ , రవి, శ్రీరాములు, శ్రీ రామకృష్ణ ,సిపిఎంఎల్ నాయకులు ఆర్ వెంకయ్య ,వెంకటరత్నం, సిపిఎం నాయకులుటి సుబ్రహ్మణ్యం, జై చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ

పిఎం విశ్వ కర్మ యోజన పథకంను చేతి వృత్తుల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఋణ వితరణ మహోత్సవంలో భాగంగా అందచేసే రుణాలను లబ్ధిదారులు, మహిళా సంఘాలు ఆదాయ వనరుల పెంపుదల కొరకు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి మరియు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. బుధవారం సాయంత్రం పట్టణ జీవనోపాదుల కేంద్రంలో కేంద్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన రుణ వితరణ మహోత్సవం లో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎల్డిఎం, పిడిలు మెప్మా, డిఆర్డిఎ, మహిళా సంఘాల సభ్యులు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలలో మంచి యూనిట్ల స్థాపన కొరకు మహిళా సంఘాలకు, లబ్ధిదారులకు అవగాహన కల్పించే గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. ఫిష్ ఆంధ్ర యూనిట్లు సరికొత్త కార్యక్రమం అని రాష్ట్రంలో తిరుపతి జిల్లా ఇందులో ముందంజలో ఉందని, ఇలాంటి మంచి యూనిట్లను స్థాపించాలని సూచించారు. జాతీయ బ్యాంకులు ప్రభుత్వ పథకాల్లో మంచి సహకారం అందిస్తున్నాయని, ప్రైవేట్ బ్యాంకులు మరింత ముందుకు రావాలని కోరారు. ఫిష్ ఆంధ్ర యూనిట్ కు లోన్లు అందిస్తున్న బ్యాంకర్లను అభినందించారు. చేపల ఉత్పత్తులను దేశంలో ఎక్కువగా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, మనం చేపలను తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం అని ఇలాంటి యూనిట్లను మరిన్ని స్థాపించాలని కోరారు. మహిళా సంఘాలు లక్షాధికారి నుండి కోటీశ్వరులు గా పెద్ద పెద్ద యూనిట్లను స్థాపించేలా ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర పథకం పిఎం విశ్వ కర్మ యోజన ద్వారా చేతి వృత్తుల వారు సంబంధిత సచివాలయం లో అప్లై చేసుకునేలా గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించి సంబంధిత లబ్ధిదారులకు తోడ్పడాలని, రిజిస్ట్రేషన్ లు ప్రారంభమయ్యాయని, బ్యాంకులు సహకారం అందించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర పథకాలను లక్ష్యాల మేరకు సకాలంలో మంజూరు మరియు గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన పెంపొందించేలా అధికారులు, బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పథకం మహిళలకే అందజేస్తున్నారు అని అన్నారు. 19 వ శతాబ్దంలో జిడిపి లో చైనా, భారత్ రెండు ఒకే స్థాయిలో ఉండేవని, కాల క్రమేణా మార్పులు జరిగాయని, నేడు జి డి పి వృద్ధి చెందుతోందని అన్నారు. పర్యాటక రంగం చాలా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అని, తిరుపతి జిల్లాలో తిరుమల వేంకటేశ్వర స్వామి గుడి అత్యంత ప్రాముఖ్యత గల గుడి అని, ఇక్కడ భక్తులు ఇచ్చిన తలనీలాలు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, అక్కడ వారు టోపీలు తదితర ఉత్పత్తులు తయారీకి ఉపయోగిస్తున్నారు అని, మనం స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని యూనిట్లు స్థాపించాలి అని సూచించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకారం అందిస్తున్నారని మరింతగా రుణాలు అందించడంలో ప్రైవేట్ బ్యాంకులు ముందుకు రావాలని కోరారు.ఎల్డిఎం ఆర్ సుభాష్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్, లీడ్ బ్యాంక్ ఆర్.ఏం రాంప్రసాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ద్వారా 97 కోట్లు రుణ వితరణ చేశారని, తదుపరి ఎస్బిఐ, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంకు తదితర నేషనలైజెడ్ బ్యాంకులు సహకారం బాగుందని అన్నారు. మేక్ ఇన్ ఇండియా కింద మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు, ముద్ర రుణాలు, ఎం ఎస్ ఎం ఈ యూనిట్ల, అగ్రీ, పాడి పశువుల, ఫిష్ ఆంధ్ర యూనిట్లు తదితర పథకాల యూనిట్ల స్థాపనకు లోన్లు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయని, మహిళలు మంచి యూనిట్లు స్థాపన చేయాలని కోరారు. బ్యాంకర్లు అన్ని విధాలా లోన్లు వార్షిక రుణ ప్రణాళిక మేరకు సకాలంలో మంజూరు గ్రౌండింగ్ చేయాలని సూచించారు.అనంతరం 521 కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్, ఎంపీ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. అలాగే సప్తగిరి గ్రామీణ బ్యాంకు వారు మంజూరు చేసిన ఫోర్ వీలర్ వాహనాన్ని లబ్ధిదారుడికి అందచేశారు. సమావేశ ప్రారంభానికి ముందు పథక సంచాలకులు డిఆర్డిఎ, మెప్మా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మహిళా సంఘ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ గౌరీ శంకర్, ఆర్ఎం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ జయకుమార్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ యాసిన్ బాషా, తదితర బ్యాంకర్లు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : జెసి

విశాలాంధ్ర - గూడూరు : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ తెలిపారు . బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణ, చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ వినతి పత్రాలను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు అందజేసి సత్వరమే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, గూడూరు డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గూడూరు రఘునాథ రెడ్డికి ఘననివాళులు

విశాలాంధ్ర - నాయుడుపేట : సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సుడా డైరెక్టర్ గూడూరు రఘునాథరెడ్డికి నాయుడుపేట నగర ప్రముఖులు పలు రాజకీయ పార్టీల నేతలు ఘనంగా నివాళు లర్పించారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ నివాసంలో జరిగిన గూడూరు రఘునాథరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, పల్లమాల రామిరెడ్డి,సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,శ్రీపతి బాబు, అవధానం సుధీర్,మొండెం బాబు, సిహెచ్ చెంచయ్య తదితరులు రఘునాథరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

అక్షరమే లగడపాటి భాస్కర్ శ్వాస

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రచయిత లగడపాటి భాస్కర్ అక్షరమే శ్వాసగా జీవించారని పలువురు సాహితీవేత్తలు అన్నారు. కవి,రచయిత లగడపాటి భాస్కర్ ఇటీవల తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం దక్షిణ కైలాస నగర్ లో ధూర్జటి రసజ్ఞ సమాఖ్య ఆధ్వర్యంలో లగడపాటి సంస్మరణ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ లగడపాటి భాస్కర్ తుదిశ్వాస వరకు కవిత్వం, రచనలు ఆలోచించారన్నారు. ఆయన 66 పుస్తకాలు రాయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. లగడపాటి భాస్కర్ భౌతికంగా మనకు దూరమైనా కవి, రచయితగా ఆయన చిరకాలం ప్రజల్లో బతికే ఉంటారన్నారు. లగడపాటి నేటి తరా నికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ధూర్జటి రసజ్ఞ సమాఖ్య గౌరవ అధ్యక్షులు గొడుగుచింత గోవిందయ్య, కిరణ్మయి, సాహితీవేత్తలు తీగల వెంకటయ్య, స్వర్ణమూర్తి, మోహన్ కుమార్, అన్నపూర్ణ, రవీంద్ర, జయచంద్ర, గణేష్, గురునాథం, అన్వర్ భాషా, నాగమణి, కవులు, రచయితలు, లగడపాటి భాస్కర్ అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును అందరం ఖండిద్దాం

-బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర- తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును అందరం ఖండిద్దామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో బుధవారం 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి కరపత్రా ద్వారా ప్రజలకు వివరించారు. నైపుణ్యాభివృద్ధి పథకం ద్వారా 2లక్షల మందికి పైగా శిక్షణ పొందారన్నారు. అభివృద్ధికి మారుపేరైన చంద్రబాబుపై ఇలాంటి అవినీతి కేసు బనాయించడం బాధాకరమన్నారు. ప్రజలు ఇది గమనించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదుశం పార్టీకి అండగా నిలవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. కాగా అంతకు ముునుపు పెద్దకన్నలిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి స్థానికులు భారీ గజమాలతో వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ అధ్యక్షులు గోగినేని భాస్కరనాయుడు, చెలికం పాపిరెడ్డి. సత్రవాడ ప్రవీణ్, సుధాకరరెడ్డి, చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, కంఠా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఎస్ఎంఎఫ్‌జి గృహశక్తిని విస్తరింప చేస్తాం : దీపక్ పాట్కర్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అందుబాటు ధరల గృహ ఋణ (హౌసింగ్ఫైనాన్స్) కంపెనీలలో ఒకటైన ఎస్ఎంఎఫ్‌జి గృహశక్తి, తమ మొదటి శాఖతో ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరింప చేసిందని ఆ సంస్థ ఎండి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ పాట్కర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీగా గుర్తింపు పొందిన ఎస్ ఎంఎఫ్ జి గృహశక్తి విస్తృతమైన అనుభవం, బలమైన పేరెంటేజ్ తో దేశవ్యాప్తంగా డిస్ట్రిబ్యూషన్, బలమైన రిస్క్ మేనేజ్మెంట్ ఫ్రేమ్‌వర్క్‌తో గృహ, గృహాభివృద్ధి , గృహ నిర్మాణం , గృహ విస్తరణ తో పాటుగా, తనఖా రుణాలు, మధ్య స్థాయి డెవలపర్‌లకు కొత్త లేదా పునవిక్రయం, వాణిజ్య ఆస్తి, వాణిజ్య ప్లాట్లు, నిర్మాణ ఫైనాన్స్ కోసం రుణాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో 2016లో నుండి, వినియోగదారులకు స్వంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో వారి అవసరాలను తీరుస్తున్నాము. నిర్దిష్ట హోమ్ లోన్ ప్రొడక్ట్ ఆఫర్‌ల ద్వారా వినియోగదారుల మనలను పొందుతున్న మనీ తెలిపారు. తమ కంపెనీ అందించే సౌకర్యాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు తిరుమలలో అనంత పద్మనాభ వ్రతం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో సెప్టెంబరు 28వ తేదీ గురువారం అనంత పద్మనాభ వ్రతాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీభూవరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామివారి పుష్కరిణిలో అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారు.కాగా అనంతుడు అనగా ఆదిశేషుడు. ఆదిశేషుడుపై అనంత పద్మనాభస్వామి వారి అవతారంలో ఉన్న శ్రీమహావిష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యంకోసం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వస్తారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ప్రస్తుతం ఉన్న వాతావరణం లోని మార్పులు,వర్ష ప్రభావం వలన సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తలు వహించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ద్వైత పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా జ్వరం, డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్, వైరల్ ఫీవర్, ఎక్కువగా వ్యాపించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం కాచి చల్లార్చిన నీరు త్రాగడం, చేతులు కాళ్లు పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమలు, మురికి నీరు నిల్వలు లేకుండా చూసుకోవడం, సురక్షితంగా ఉండడం,సరైన ఆహారం తీసుకోవడం తదితర జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు.జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.ఇదే విషయం పై దోమల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు అని వరదయ్య పాలెం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం రాజును అడుగగా, వీలైనంత త్వరలో అన్ని పంచాయతీలలో దోమల నివారణ చర్యలు చేపడుతున్నామని, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు అందిస్తామని తెలిపారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం పోలి గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త పోలి ముని శేఖర్ ఇటీవల మృతి చెందడంతో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. పోలిలో నిర్వహించిన మునిశేఖర్ కర్మక్రియలకు హాజరయ్యారు. మునిశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాకీరాలీకి బొజ్జల రిషితారెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షాకీరాలీని బుధవారం ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పరామర్శించారు. షాకీరాలీ ఇటీవల గుండె పోటుకు గురైన సంగతి తెలిసిందే. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆరోగ్యం కుదుట పడటంతో ఆయన పది రోజుల కిందట శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొజ్జల రిషితా రెడ్డి నేరుగా షాకీరాలీ ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. షాకీరాలీ త్వరగా కోలుకోవాలని బొజ్జల రిషితా రెడ్డి ఈ సందర్భంగా కోరుకున్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈమె వెంట రేణుకాదేవి, సుమతి, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

ఇంటింటా ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఇంటిని ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించిందని డి నరసింహారావు అన్నారు మండలంలోని తలారివెట్టు, పల్లమాల పంచాయతీలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో డి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న ఆరు నెలల్లో ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో రోగులను సర్వే చేసి గుర్తించడం జరుగుతుందన్నారు. నవంబరు చివరి నాటికి పూర్తి చేయనున్నారు. ఐదు దశల్లో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతంగా పూర్తి చేయటకు మండల స్థాయి అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతి పల్లెల్లో ప్రతి ఇంటిని జల్లెడ పట్టటంతో పాటు అందరి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం వెతికే కార్యక్రమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నందిని. వాలంటీర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆందోళన కలిగిస్తున్న కేబుల్ తీగలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం గ్రామంలో టీవీ ఇంటర్నెట్ టెలిఫోన్ వైఫై ఇలా రకరకాల కనెక్షన్ వైర్లు కరెంట్ స్తంభాలకు వేలాడుతున్నాయి ఈ కేబుల్ వైర్లతో ఎర్త్ వచ్చి షాక్ గురి అవుతారని వర్షా కాలం వచ్చిందంటే గ్రామ ప్రజలు బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్నామంటున్నారు ఏ వైర్ నుంచి ఎర్త్ వస్తుందని ఆందోళన చెందుతున్న గ్రామస్తులు ఈ కేబుల్ వైర్ల సమస్యలపై విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సమస్యను పరీక్షించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కారమే ప్రభుత్వం ధ్యేయం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రభుత్వం పని చేస్తున్నదని మండల పార్టీ అధ్యక్షుడు వారిని విద్యానాథరెడ్డి అన్నారు మండలంలో బుధవారం పెల్లేటివారికండ్రిగ పంచాయతీ పరిధిలో ఆలత్తూరు పార్లపల్లి, కృష్ణాపురం గిరిజన కాలనీ, రెడ్డిగుంటబాడవ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి విస్తృత పర్యటన చేశారు. ఈ గ్రామాల్లోని ప్రజలు త్రాగునీరు, భూ సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు, సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని, ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. మరోసారి మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికోవడంతో పంచాయతీ గ్రామ పెద్దలు అభినందిస్తూ శ్యాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలసచివాలయాల కన్వీనర్. అందెన భాస్కర్ రెడ్డి. తిరుపతి పార్లమెంటరీ బీసీ సెల్ కార్యదర్శి కె ఎం రాజా, ఆలత్తూరు ఎంపీటీసీ కోకిల వరలక్ష్మి. మండల మాజీ ఎంపీపీ మానికలవెంకటమ్మ. వార్డ్ మెంబర్స్, చిన్నికృష్ణ, లక్ష్మీనారాయణ, రవణమ్మ, పుట్టేరి సచివాలయం కన్వీనర్స్. కోకిల రమేష్, ఆలగుంట అంకమ్మ, గిరి రెడ్డి, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ పర్యటనలో పాల్గొన్నారు.